e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 13-10-2025 సంపుటి : 1 సంచిక :119 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## మెక్సికోలో వరద భీభత్సం..

### వరదల్లో 40 మంది మృతి, వందల మందికి గాయాలు

మెక్సికో దేశంలో వరదలు బీభత్సం సృష్టించాయి.



మెక్సికో దేశంలో వరదలు బీభత్సం సృష్టించాయి. అకస్మాత్తుగా సంభవించిన వరదల్లో ఇప్పటి వరకు మిగతా 2లో

## భారత్ తో బంధాన్ని అమెరికా ఎంతో విలువైనదిగా భావిస్తుంది

భారత్‌కు అమెరికా కొత్త రాయబారిగా సెర్గియో గోర్ నియామకం


అధ్యక్షుడు ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడు, అత్యంత పిన్న వయస్కుడు



భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం లో ఒక నూతన శకం ప్రారంభమైందని, దీనికి ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బలమైన నాయకత్వమే కారణమని మిగతా 2లో

## భయపడే ప్రసక్తే లేదు

అగ్రరాజ్యం అమెరికా, డ్రాగన్ కంటీ చైనా మధ్య టారిఫ్‌ల విషయంలో మరోసారి మాటల యుద్ధం నడుస్తోంది.



బీజింగ్: అగ్రరాజ్యం అమెరికా, డ్రాగన్ కంటీ చైనా మధ్య టారిఫ్‌ల విషయంలో మరోసారి మాటల యుద్ధం నడుస్తోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన టారిఫ్‌ల అంశంపై తాజాగా చైనా స్పందించింది. ఈ సందర్భంగా అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని తీవ్ర విమర్శలు చేసింది. ఇలాంటి నిర్ణయాలు రెండు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య చర్చల వాతావరణాన్ని దెబ్బతీస్తాయని మిగతా 2లో

## అధికారం కోసమే కొత్త నాటకాలు!



- వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ఎమ్మెల్యే బాలకృష్ణ
- మళ్లీ అధికారం కోసమే వారి పనికిమాలిన ప్రసంగాలు అంటూ విమర్శ
- గత ప్రభుత్వ హయాంలో హిందూపురం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆరోపణ
- వైద్య కళాశాలల అభివృద్ధిని వైసీపీ పట్టించుకోలేదని ధ్వజం
- తుమ్మలకుంటలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన బాలయ్య మిగతా 2లో

ఈ ప్రాజెక్ట్ వెనుక ఎంతో మంది కృషి ఉంది.

ఏపీకి సిఫీ ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్

కూటమి ప్రభుత్వంపై భరోసాతో తరలివస్తున్న కంపెనీలు

ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతామని, 2047 నాటికి విశాఖ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

ఇక్కడున్న ఐటీ ప్రొఫెషనల్స్ కు, సీఈవోలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

నిజాయతీగా చెప్పాలంటే.. 1990ల్లో లో పలు ఐటీ సంస్థలు హైదరాబాద్ కు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు సైబర్ టవర్స్ ను నిర్మించారు.

ఈ పెట్టుబడులు ఒక్కరోజులో రాలేదు. మంతెన రామరాజు, ఎన్ఆర్ఐ టీడీపీ నేత సాగర్ దొడ్డపనేని, కాటంనేని భాస్కర్ ఈ ప్రాజెక్ట్ ను విశాఖపట్నానికి తీసుకురావడంలో ఎంతో కీలకపాత్ర పోషించారు.ఈ ప్రాజెక్ట్ వెనుక ఎంతో మంది కృషి ఉంది.

గ్రేటర్ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ 2047 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుంది.

టీసీఎస్ కు 99 పైసలకే భూమి కేటాయించారని కొంతమంది నన్ను విమర్శించారు.

కొంతమంది కోర్టుకు కూడా వెళ్లారు. నేను ఇక్కడ రాజకీయాలు మాట్లాడదలుచుకోలేదు.

## విశాఖకు మరో ప్రతిష్ఠాత్మక

# సంస్థ రాక..

### గ్రేట్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్‌గా విశాఖ..

### మంగళవాయిద్యాలతో మంత్రికి ఘన స్వాగతం


### అనేక సంస్థలు హైదరాబాద్ కు వచ్చాయి.

నేను ఇక్కడ రాజకీయాలు మాట్లాడదలుచుకోలేదు. ఆ పార్టీ ఏం చేసిందో అందరికీ తెలుసు. ఆ నిర్ణయం వల్ల కాగ్నిజెంట్, యాక్సెంచర్, సత్యా, గూగుల్ వంటి సంస్థలు విశాఖకు వచ్చాయి.



ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతామని, 2047 నాటికి విశాఖ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మారుతుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.విశాఖలో మొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన మిగతా 2లో

## ఆరోగ్యశ్రీని చంపే కుట్ర జరుగుతోంది



- కూటమి ప్రభుత్వంపై విడదల రజని విమర్శలు
- ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చారని మండిపాటు
- నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.3 వేల కోట్లు బకాయి పెట్టారని ఆరోపణ
- ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య ఆరోగ్య రంగం పూర్తిగా నిర్వీర్యమైపోయిందని వైసీపీ మాజీ మంత్రి విడదల రజని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య ఆరోగ్య రంగం పూర్తిగా నిర్వీర్యమైపోయిందని మిగతా 2లో

## నకిలీ మద్యం వ్యవహారంలో

# డైవర్షన్ పాలిటిక్స్

### మండిపడిన మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పట్టుబడే సరికి కోవర్ట్ అంటూ చంద్రబాబు బుకాయింపు

చిత్తశుద్ధి ఉంటే నకిలీ మద్యంపై సీబీఐ విచారణ కోరాలి

నకిలీ మద్యం వ్యవహారంలో పీకల వరకు కూరుకుపోయిన టీడీపీ పెద్దలు దానినుంచి బయటపడేందుకు అరెస్టయిన వారు కోవర్ట్‌లు అంటూ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు.



నకిలీ మద్యం వ్యవహారంలో పీకల వరకు కూరుకుపోయిన టీడీపీ పెద్దలు దానినుంచి బయటపడేందుకు మిగతా 2లో

## వాటాలున్నాయా? మూటలందాయా?

### నీటి హక్కులపై మాట్లాడవేం?



బనకచర్లపై మౌనమెందుకు రేవంత్?

బనకచర్లపై ఏపీ ముందుకెళ్తుంటే మొద్దునిద్ర పోతున్నవ్

టెక్నో ఎకనామికల్ అప్రైజల్ కోసం బనకచర్ల పీఎఫ్ఆర్

వచ్చిందని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి పాటిల్ లేఖ

కేంద్రంలోని బీజేపీ సహకారంతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డంకులను ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ మిగతా 2లో

## యువత కలలు సాకారం

# చేసేందుకు కృషి చేస్తాం

### నా ఆలోచనలను మాత్రం పంచుకోగలను

యువత కలలు సాకారం చేసేందుకు తాను కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

యువతకి తానూ ఏ సమయంలోనైనా అండగా ఉంటానని పేర్కొన్నారు.



యువత కలలు సాకారం చేసేందుకు తాను కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. మిగతా 2లో

## ఓటు చోరీతోనే మూడో సారి అధికారంలోకి వచ్చారు



- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులుతో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పత్తి సేకరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.
- ఆహ్వానించిన టెండర్లును ఈనెల 10వ తేదీన ఓపెన్ చేసినట్లు, వాటిలో మొత్తం 328 జిన్నింగ్ మిల్లులు పాల్గొన్నాయని, టెక్నికల్ టెండర్లు నిన్నటికి పూర్తయ్యాయని మార్కెటింగ్ శాఖల అధికారులు మంత్రికి తెలిపారు.

నేషనల్ స్టూడెంట్ మోటార్ స్పోర్ట్స్ -2025'ప్రారంభం

ఉద్యోగాలు వెతికేవారుగా కాకుండా ఉద్యోగాలు ఇచ్చేవారుగా యువత ఉండాలి: కేటీఆర్

కోయంబత్తూరులో ఎఫ్ఎంఏఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన కేటీఆర్

అవకాశాల కోసం ఎదురుచూడకుండా మీరే సృష్టించుకోవాలి

పెద్ద కలలు కనడం ప్రారంభించిన తర్వాత మీ సామర్థ్యాన్ని చూసి మీరే ఆశ్చర్యపోతారు

హైదరాబాద్ నగరం త్వర లో దేశ మొబి లిటీ హబ్‌గా అవతరిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ధీమా వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఫార్ములా ఈ'రేస్ రూ.700 కోట్ల ఆర్థిక కా ర్యకలాపాలను సృష్టించడం ద్వారా అంతర్జాతీ య దృష్టిని ఆకర్షించిందన్నారు.

'ఫార్ములా ఈ' కేవలం ఒక క్రీడా కార్య క్రమం కాదని, ఆవిష్కర ణలు, క్లీన్ మొబిలిటీ, అత్యాధునిక సాంకేతికత కు తెలంగాణ కేంద్రంగా ప్రపంచ వేదికపై అడుగుపెట్టేందుకు ఒక ప్రతీకగా నిలిచిందని అన్నారు.

'మోటార్‌స్పోర్ట్స్ అంటే కేవలం వేగం కాదు, అది తమ సామర్థ్యాలను పరీక్షించుకోవడం, హద్దులను ఛేదించడం, ఎంత దూరం వెళ్లగలమో తెలుసు కోవడం.

## కాంగ్రెస్‌కి ఓటేస్తే

# బుల్డోజర్లు వస్తాయి

### తెలంగాణ రాష్ట్ర సాధన ప్రయాణాన్ని గుర్తుచేసిన కేటీఆర్

### గ్లోబల్ మొబిలిటీ హబ్‌గా హైదరాబాద్

### కోయంబత్తూరులో యువ ఇంజనీర్లను ఉద్దేశించి ప్రసంగం

హైదరాబాద్ నగరం త్వర లో దేశ మొబి లిటీ హబ్‌గా అవతరిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిగతా 2లో

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠం చెప్పాలని విమర్శించారు. కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని చెబుతున్న ఆ పార్టీ నేతలు, ప్రస్తుతం రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్నది ఎవరో చెప్పాలని ప్రశ్నల వర్షం కురిపించారు.



## మధుకర్ ది ఆత్మహత్య కాదు..

### కాంగ్రెస్ నాయకుల హత్య



- వేమనపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు మధుకర్ ది ఆత్మ హత్య కాదు.. కాంగ్రెస్ నాయకుల హత్య అన్నారు కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్.
- తాజాగా వేమనపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు మధుకర్ సొంత గ్రామం నీల్వాయి కి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వేమనపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు మధుకర్ ది ఆత్మ హత్య కాదు.. కాంగ్రెస్ నాయకుల హత్య అన్నారు మిగతా 2లో

# శుకబ్రహ్మాశ్రమం ఆధ్వర్యంలో ప్రహ్లాదభక్తి ఆధ్యాత్మిక ప్రవచనాల ముగింపు



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ - మునిరత్నం**

శ్రీకాళహస్తిలోని శుకబ్రహ్మాశ్రమం ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రహ్లాదభక్తి ఆధ్యాత్మిక ప్రవచనాల చివరి రోజు వేడుకలు భక్తి పరవశంగా సాగాయి. ఈ సందర్భంగా ఉపన్యాసకులు శ్రీనివాస రామానుజ దాసు మరియు ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామివారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామి వారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్ల చిత్రపటం అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శుకబ్రహ్మాశ్రమం పీఠాధిపతి విద్యా స్వరూపానందగిరి స్వామి వారి ఆశీర్వాదంతో శ్రీనివాస రామానుజ దాసు అందించిన ప్రహ్లాదభక్తి ప్రవచనాలు శ్రీకాళహస్తి ప్రజలకు ఆధ్యాత్మిక చింతనను కలిగించాయని తెలిపారు. ఈ ప్రవచనాలు వినడం ద్వారా అహంకారం, అహంభావం తొలగి సన్మార్గంలో సాగి మోక్షమార్గం పొందే దిశగా ప్రేరణ లభిస్తుందని చెప్పారు. అదేవిధంగా గురువులే మాధవుల ప్రతిరూపమని, గురువు ఎడల భక్తి భయభక్తులతో ఉండి, భక్తియోగ సాధన ద్వారా ముక్తియోగాన్ని పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రత్నం రెడ్డి, పెట్ట జనార్ధన్, మొగరాల గణేష్, ఉదయ్ కుమార్, తేజు, బాల గౌడ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి టీడీపి పార్టీ ఆఫీసులో మెగా జాబ్ మేళా నిర్వహణ



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

శ్రీకాళహస్తి టీడీపీ కార్యాలయం నందు శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆద్విక ఎంటర్ప్రైజెస్ వారి ద్వారా మెగా జాబ్ మేళాని నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఈరోజు జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందిస్తూ, అదేవిధంగా ఎంపిక కాని నిరుద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ బొజ్జల సుధీర్ రెడ్డి నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువతకు వీలైనన్ని ఉద్యోగాలు కల్పించాలని ఆశయంతో పనిచేస్తున్నారన్నారు. కావున ఈ జాబ్ మేళాలో ఎంపిక కాలేని నిరుద్యోగులు నిరుత్సాహం చెందాల్సిన అవసరం లేదని, ఇంకా చాలా జాబ్ మేళాలు నిర్వహించి భవిష్యత్తులో అందరికీ అవకాశాలు కల్పించబోతున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన చాగణం శైలజ



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ - మునిరత్నం**

శ్రీకాళహస్తి దేవస్థానం పాలక మండలిలో ప్రత్యేక ఆహ్వానితురాలిగా నియమితులైన బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి చాగణం శైలజ, విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ని మరియు, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ లను కలిసి తమ నియామకానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారికి శ్రీకాళహస్తీశ్వర స్వామివారి తీర్థప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా చాగణం శైలజ మాట్లాడుతూ "నన్ను ఈ పదవికి ఎంపిక చేసినందుకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి, బీజేపీ జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ కి, రాష్ట్ర మహిళా మోర్చా నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలిపారు.

# బలహీనమవుతున్న ప్రజల బ్రహ్మాస్త్రం

**- ఘనంగా ఆర్టిఐ అమలు దినోత్సవం**
**- హాజరైన ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి ట్రైనర్ అష్రఫ్**
**- సహ రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు డా,, కొండగుర్ల కమలాకర్**



**గాయత్రి వార్తలు:**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండల కేంద్రంలో సమాచార హక్కు చట్ట అమలు దినోత్సవాన్ని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్టిఐ ఆక్టివిస్టు ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి ట్రైనర్ అష్రఫ్, సహ రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్ హాజరై మాట్లాడుతూ ప్రజల చేతిలో శక్తివంతమైన ఆర్టిఐ అస్త్రం బలహీనమవుతుందని అన్నారు. సమాచారం పొందడం ప్రతి ఒక్క పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం సాధ్యమన్నారు కానీ సహ చట్టం దేశంలో అమలు నేటితో 20 సంవత్సరాలు అవుతున్నప్పటికీ, సహ చట్టం అమలులో, చట్టబలోపేతంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతుందన్నారు. గ్రామస్థాయి వరకు గల ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం లేదన్నారు. సెక్షన్ 4 (1) (బి) ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన 17 అంశాలు సమాచారం అందుబాటులో ఉండడం లేదన్నారు. చట్ట నిబంధనల ప్రకారం దరఖాస్తుదారులకు పిఐఓ, ఏపీఐవో లు సమాచారం అందించడం లేదన్నారు. దరఖాసుదారుల, ఆర్టిఐ కార్యకర్తల వివరాలు బహిర్గతం అవుతున్నాయని, దానితో వారిపై దాడులు మరియు ఇతరపరంగా నష్టాలు చేకూరుతున్నాయని అన్నారు. దరఖాస్తుదారుల రక్షణ కొరకు గల మెమో నెంబర్: 33086 ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ సెక్షన్ 20 ప్రకారం అనుసరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. రాష్ట్ర కమిషనర్ సుప్రీం కోర్టు తీర్పులు, కేంద్ర సమాచార కమిషన్ తీర్పులు, రాజ్యాంగబద్ధమైన ఇతర చట్టాలను ప్రమాణికం చేసుకొని రూల్ ఆఫ్ ల ప్రకారం ఏపీఐవో, పిఐఓ, ఏవో పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సహ చట్టబలోపితం కొరకు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయవలసిన ఆర్టిఐ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఇట్టి కమిటీలలో సామాజిక కార్యకర్తలకు చోటు కల్పించి చట్ట బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. సహ చట్టం రక్షణ కొరకు, దరఖాస్తు దారుల, ఆర్టీఐ కార్యకర్తల పరి రక్షణ కొరకు, ప్రజల రాజ్యాంగ బద్దమైన హక్కుల కొరకు ప్రతి ఒక్క ఆర్టీఐ, సామాజిక కార్యకర్తలు, మేధావులు ఒకే వేదిక పైన వచ్చి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రోడ్ సేఫ్టీ కోసం ఆర్టిఐ కార్యకర్త అజీమ్ పేరుతో దరఖాస్తుల ఆవిష్కరణ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆర్టిఐ కార్యకర్త అజీమ్ పేరుతో జాగృతి యువ మంచ్ ఆధ్వర్యంలో రూపొందించిన సమాచార హక్కు చట్ట దరఖాస్తు పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా అధ్యక్షులు కబీర్, జిల్లా కార్యదర్శి వంగారి ప్రవీణ్, జిల్లా అడ్వైజర్ రామ్టెంకి కృష్ణ, జిల్లా ప్రచార కార్యదర్శి దుర్గం శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి లింగన్న, డివిజన్ జాయిన్ సెక్రటరీ అఖిలేష్, మండల ఉపాధ్యక్షులు దామోదర్, ఆర్టిఐ కార్యకర్తలు శరత్ చంద్ర, ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ నియామకమైన మహమ్మద్ అహ్మద్ పాషాని అభినందించిన

**- ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ**



**గాయత్రి వార్తలు:**
ఇటీవల తెలంగాణ ప్రభుత్వం గ్రూప్ వన్ ఫలితాలు విడుదల చేసి నియామకం చేసినటువంటి సందర్భంలో హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగో%శీ%డ గ్రామం నుంచి మహమ్మద్ అహ్మద్ పాషా మెదక్ జిల్లా డిప్యూటీ కలెక్టర్గా నియామకం పొందడం జరిగింది. ఆదివారం రోజున అహ్మద్ పాషా ని ఊరుగొండ గ్రామ యువత మరియు అతని స్నేహితులు కలిసి అభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడేపూర్ణిమ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహమ్మద్ పాషా పేదరికంలో పుట్టి ఎంతో కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి నిరంతరం కష్టపడి చదువుకున్నారని వారు పాఠశాల విద్యను ములుగు జిల్లా లోనే అభ్యసించారని వారి విద్యార్థి దశలో ఎంతో ఆదర్శవంతంగా ఉండేవాడని చిన్నతనం నుండి గొప్ప ఆశయాలను కలిగి ఉండి ఉన్నత స్థానానికి చేరుకోవాలని పట్టుదలతో ఉండేవాడని అప్పటి రోజులను గుర్తు చేశారు వారి తల్లిదండ్రులను కూడా ఈ సందర్భంగా మడే పూర్ణిమ అభినందించారు.
పిల్లలు ఉన్నత పదవులలో ఉండి గొప్ప పేరు ప్రఖ్యాతలు పొందితే తల్లిదండ్రులుగా చాలా గర్వంగా ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు వీరితోపాటు ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి కూడా అహ్మద్ పాషాను అభినందించారు పేద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి శ్రేయస్సుకోసం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరినారు.

# రైతాంగం సేంద్రీయ వ్యవసాయం బాట పట్టాలి మూడు లక్షల మెట్రిక్ టన్నుల ఫ్రూట్ బంచ్ క్రషింగ్ సాధించిన ఆయిల్ ఫెడ్ సిబ్బందికి అభినందనలు తెలిపిన ఎం ఎల్ ఏ.జారే



**గాయత్రి వార్తలు:**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ రైతు ఆత్మీయ సమ్మేళనం దమ్మపేట మండలం అప్పారావుపేట గ్రామ సమీపంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఈ సభలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు మాట్లాడుతూ, పామాయిల్ సాగు రైతులకు బంగారు బాటగా నిలుస్తుందన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు వచ్చే పంటగా పామాయిల్ ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో రైతులు కొత్త పద్ధతులు నేర్చుకుంటే మరింత అధిక దిగుబడులు పొందగలరని సూచించారు. అలాగే, రైతాంగం సేంద్రీయ వ్యవసాయం బాట పట్టాలని ఎమ్మెల్యే జారె పిలుపునిచ్చారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ పద్ధతులను అనుసరించడం వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు, నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. మూడు లక్షల మెట్రిక్ టన్నుల ఫ్రూట్ బంచ్ క్రషింగ్ సాధించినందుకు ఆయిల్ ఫెడ్ అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. మంత్రి తుమ్మల గారు పామాయిల్ రైతులతో ముఖాముఖి చర్చించి, వారి అనుభవాలను, ఆయిల్ ఫెడ్ ఉద్యోగుల సమస్యలను తెలుసుకున్నారు. తెలంగాణ దేశానికే ఆయిల్ ఫామ్ హబ్ గా మారనున్నదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పామాయిల్ సాగులో అధిక దిగుబడుల కోసం రైతులకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆలపాటి ప్రసాద్ రైతు తదితరులు పాల్గొన్నారు.

# చుక్కల మందుకు చక్కని స్పందన

**- రెండు చుక్కలు జీవితాన్నే మార్చే స్తుంది**
**- పోలియో నివారణ నిర్మూలిద్దాం**



**గాయత్రి వార్తలు:**
అందోల్ నియోజకవర్గం లోని వట్టిపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు అప్పుడే పుట్టిన పాప నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ ప్రతి ఒక్కరు తమ పిల్లల కు పోలియో చుక్కల మందును తప్పనిసరిగా వేయించుకోవాలి ఆ రెండు చుక్కల మందు వళ్ళ వారి భవిష్యత్తు లో పోలియో వ్యాధి రాకుండా ఇది ఎంతగానో పనిచేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని పోలియో వ్యాధి నివారణకు ఈ రెండు చుక్కల మందు ఎంతగానో పనిచేస్తుందన్నారు దీంతో ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో గ్రామాలలో ఉన్న పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామాలలోని పలు ప్రధాన వీధులలో ఉదయం 8 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు గ్రామాలలో ఎవరైనా చుక్కల మందు వేయడం ఆదమరిస్తే సోమవారం నాడు నేరుగా ప్రతి గడపగడపకు వైద్య సిబ్బంది అంగన్వాడీ వర్కర్లు ఆశా వర్కర్లు గ్రామంలో తిరిగి ప్రతి ఒక్క చిన్నారులకు ఈ పల్స్ పోలియో చుక్కల మందును వేస్తారన్నారు కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో. ఆశ వర్కర్లు అంగన్వాడీ. వర్కర్లు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# 'సలార్' తర్వాత ఓజీ ది గ్రేట్ : శ్రీయా రెడ్డి





ఓజీలో తన పాత్ర ప్రత్యేకత గురించి శ్రీయా రెడ్డి ఏదీ దాచడం లేదు. ఈ పాత్ర చాలా వాస్తవికమైనది.. కఠినమైనది అని అభివర్ణించారు. పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ తెరకెక్కిస్తున్న గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా ఓజీ రాక కోసం అభిమానులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. ఎట్టకేలకు ఈ నెల చివరిలో సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. దే కాల్ హిమ్ ఓజీ- ఈ సీజన్ మోస్ట్ అవైటెడ్ చిత్రంగా సంచలనాలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటించిన శ్రీయా రెడ్డి మాట్లాడుతూ.. -సలార్ తర్వాత ఇటీవల కాలంలో పోషించిన అత్యంత ప్రామాణికమైన నటప్రదర్శన ఓజీలో చూస్తారని తెలిపారు. ఓజీలో తన పాత్ర ప్రత్యేకత గురించి శ్రీయా రెడ్డి ఏదీ దాచడం లేదు. ఈ పాత్ర చాలా వాస్తవికమైనది.. కఠినమైనది అని అభివర్ణించారు. ఇది కమర్షియల్ డ్రామా అయినా కానీ, నా లుక్స్- పెర్ఫార్మెన్స్ రెండింటిలోనూ వాస్తవానికి దగ్గరగా ఉండటం సంతోషాన్నిచ్చిందని తెలిపింది.945 మందికి ఫుడ్ పంపిణీ వయసు, శరీరం బయటికి కనిపించే ప్యాకేజీలను నేను చూడను.. నేను ప్రామాణికమైన, అర్థవంతమైన, ఎగ్జయిట్ చేసే పాత్రలను పోషించగలిగినంత కాలం పాత్ర వయస్సు లేదా శారీరక స్వరూపం పట్టించుకోను అని తెలిపారు. కాంప్లికేటెడ్ లేదా డీటెయిల్డ్ పాత్రలను ఇష్టపడతానని అన్నారు. ప్రభాస్ సలార్ చిత్రంలో రాధా రామ మన్నార్ అనే డెప్త్ ఉన్న పాత్రలో నటించింది. ఓజీలో పాత్ర అంతకుమించి అలరిస్తుందని శ్రీయా రెడ్డి ప్రామిస్ చేస్తున్నారు. ఓజీలో పవన్ ఓజాస్ గంభీర అనే పాత్రలో నటిస్తున్నారు. విదేశాల నుంచి ముంబైకి భారీ మిషన్‌పై వచ్చే గ్యాంగ్ స్టర్ గా పవన్ నటిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్ మహిళా కథానాయికగా నటించగా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి విలన్ ఓమి భావు పాత్రలో నటించారు. థమన్ సంగీతం అందించిన మూడు పాటలు విడుదల చేయగా అద్భుత స్పందన వచ్చింది.

## అమరన్ తో భారీ హిట్.. కానీ ఇప్పుడు నో సౌండ్.



రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటించిన సినిమాలో విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్, విక్రాంత్, షబీర్ కల్లరక్కల్ కీలక పాత్రలు పోషించారు. కోలీవుడ్ యంగ్ హీరో శివ కార్తికేయన్.. రీసెంట్ అమరన్ మూవీతో ఎలాంటి హిట్ అందుకున్నారో అందరికీ తెలిసిందే. 2014లో జమ్ముకశ్మీర్ లో ఉగ్రవాదులతో పోరాటం చేస్తూ అసువులు బాసిన వీరుడు మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథతో రూపొందిన ఆ సినిమా ఆడియన్స్ ను విపరీతంగా అలరించింది. రూ.335 కోట్లు సాధించింది. ఆ తర్వాత నెట్ ఫ్లిక్స్ ఓటీటీలోకి వచ్చి కూడా మంచి రెస్పాన్స్ అందుకుంది. దీంతో శివకార్తికేయన్ అప్ కమింగ్ చిత్రాలపై అందరి ఫోకస్ పడింది. ఇప్పుడు ఆయన మదరాసి మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సెప్టెంబర్ 5వ తేదీన సినిమా విడుదల కానుంది. యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్టైనర్ గా మదరాసిని ఏఆర్ మురుగదాస్ తెరకెక్కించారు. రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటించిన సినిమాలో విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్, విక్రాంత్, షబీర్ కల్లరక్కల్ కీలక పాత్రలు పోషించారు. శ్రీ లక్ష్మీ మూవీస్ బ్యానర్‌పై ఎన్. శ్రీలక్ష్మి ప్రసాద్ నిర్మించారు. అయితే అమరన్ వంటి విజయం తర్వాత శివకార్తికేయన్ నటిస్తున్న సినిమా కావడంతో ఆడియన్స్, అభిమానులు అంతా అంచనాలు పెట్టుకున్నారు. అదే సమయంలో ప్రముఖ దర్శకుడు మురుగదాస్ కు కమ్ బ్యాక్ మూవీ అవుతుందని అంచనా వేశారు. ఎందుకంటే తుపాకీ, కత్తి, గజినీ వంటి బ్లాక్ బస్టర్ హిట్స్ ను సొంతం చేసుకున్న ఆయన.. కొంతకాలంగా సరైన హిట్ ను అందుకోలేకపోతున్నారు. అందుకే ఇప్పుడు మదరాసితో అలరిస్తారని.. కమ్ బ్యాక్ ఇస్తారని సినీ ప్రియులు ఊహించారు. అదంతా బాగానే ఉన్నా.. ఇప్పుడు సినిమాపై ఎలాంటి సౌండ్ లేదు. రిలీజ్ కు మరికొన్ని గంటల సమయమే ఉన్నా.. పెద్దగా మూవీ సందడి కనపడడం లేదు. తెలుగులో అలా అనుకుంటే కోలీవుడ్ లో పరిస్థితి అలాగే ఉంది. అక్కడ ఆయనకు మంచి క్రేజ్ ఉన్నా కూడా సినిమాపై బజ్ యావరేజ్ గా ఉందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అమరన్ తో రూ.300 కోట్ల హిట్ అందుకున్నా ఇప్పుడు సౌండ్ లేకపోవడం గమనార్హం. ఆ రేంజ్ హైప్ లేకపోవడం కాస్త కలవరపెట్టే విషయం. దీంతో అమరన్ కు వచ్చిన ఓపెనింగ్స్.. ఇప్పుడు రావడం కష్టంగా ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మౌత్ టాక్ పాజిటివ్ గా.. స్ట్రాంగ్ గా ఉంటే తప్ప సాలిడ్ వసూళ్లు రాబట్టదని అంచనా వేస్తున్నారు. మరి ఏం జరుగుతుందో.. సినిమా ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## మరీ ఇంత 'ఎ' కంటెంట్ అవసరమా..?




ఎ సర్టిఫికెట్ వస్తే యూత్ ఆడియన్స్ ఖచ్చితంగా థియేటర్లకు క్యూ కడుతారని, ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా అలవాటే అన్నట్లుగా మాట్లాడు తున్నారు. కమర్షియల్ సినిమా అంటే మినిమం యూ/ఎ సర్టిఫికెట్ ఉండాల్సిందే అనేది ప్రస్తుత మాట. ఇక పెద్ద హీరోలు, ఇంకాస్త గట్టి కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటే ఎ సర్టిఫికెట్ రావాల్సిందే. గతంలో తమ సినిమాలకు ఎ సర్టిఫికెట్ వస్తే ఎక్కడ ఫ్యామిలీ ఆడియన్స్ దూరం అవుతారో అనే భయం ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం సినిమా వారి తీరు మారింది. ఎ సర్టిఫికెట్ వస్తే యూత్ ఆడియన్స్ ఖచ్చితంగా థియేటర్లకు క్యూ కడుతారని, ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా అలవాటే అన్నట్లుగా మాట్లాడుతున్నారు. హింసాత్మక సన్నివేశాలు, రక్తపాతం కనిపించే సన్నివేశాలు ఈ మధ్య కాలంలో సినిమాల్లో చాలా కామన్ అయింది. ఒకప్పుడు ఎ సినిమా అంటే అడల్ట్ కంటెంట్ మూవీ అనేది. కానీ ఇప్పుడు యాక్షన్ సీన్స్ కి కూడా ఎ ఇస్తున్నారు అంటే ఏ స్థాయిలో హింసను ఆ సినిమాల్లో చూపిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. బాలీవుడ్ నుంచి మరో భారీ యాక్షన్ మూవీ.. ఆ మధ్య వచ్చిన కొన్ని యాక్షన్ సినిమాలకు ఎ సర్టిఫికెట్ రావడం ద్వారా మంచి వసూళ్లు నమోదు అయ్యాయి. బాలీవుడ్‌తో పోల్చితే ఈ మధ్య కాలంలో సౌత్ ఇండియాలో ఎక్కువగా హింస ఉంది. సింపుల్ సినిమాలు తీసే మలయాళం ఇండస్ట్రీ వారు సైతం ఎ సినిమాలను తీస్తున్నారు అంటే ఏ స్థాయిలో ప్రేక్షకులు యాక్షన్‌ను ఇష్టపడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. హింసాత్మక సన్నివేశాలను కొందరు ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు.. కొందరు నార్మల్‌గా తీసుకుంటారు. ఓవరాల్‌గా హింస ఉండటం వల్ల పబ్లిసిటీ దక్కుతుంది, అంతే కాకుండా ప్రేక్షకుల అటెన్షన్‌ను ఎక్కువగా దక్కించుకోవచ్చు. అందుకే ఎ కంటెంట్ సినిమాలు ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌లోనూ కామన్ అవుతున్నాయి అంటూ సినీ విశ్లేషకులు, ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. టైగర్ ష్రాఫ్ హీరోగా బాఘీ 4 మూవీ బాలీవుడ్ నుంచి రాబోతున్న బాఘీ ఫ్రాంచైజీ మూవీ బాఘీ 4 పై అంచనాలు భారీగా ఉన్నాయి. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకున్న బాఘీ ఫ్రాంచైజీ సినిమాలకు ఏమాత్రం తీసి పోకుండా బాఘీ 4 సినిమాను రూపొందించారు. కానీ ఇప్పటి వరకు లేని విధంగా బాఘీ 4 సినిమాలో హింసాత్మక సన్నివేశాలు చాలానే ఉన్నాయట. సెన్సార్ నుంచి వచ్చిన సమాచారం ప్రకారం సినిమాలోని కొన్ని సీన్స్‌ను చూసి మరీ ఇంత హింస అవసరమా అన్నట్లుగా ప్రశ్నించారట.

## విలనీగా అనుష్క సిద్ధం..ఛాన్స్ తీసుకునేది ఎవరు?



స్వీటీ అనుష్క ను వెండి తెరపై హీరోయిన్ గా చూసాం. కమర్శియల్ చిత్రాల్లో తానేంటే రుజువు చేసింది. స్వీటీ అనుష్క ను వెండి తెరపై హీరోయిన్ గా చూసాం. కమర్శియల్ చిత్రాల్లో తానేంటే రుజువు చేసింది. 'అరుంధరి', 'భాగమతి' లాంటి చిత్రాల్లో సోలో నాయికగా సత్తా చాటడం చూసాం. %-%బాహుబలి%-% ఫ్రాంచైజీలో యువరాణిగా అలరించింది. టాలీవుడ్ లో దాదాపు స్టార్ హీరోలందర్నీ కవర్ చేసింది. చిరంజీవి, బాలయ్య, పవన్ కళ్యాణ్ తప్ప అందరితో నటించింది. కమర్శియల్ హీరోయిన్ గా అనుష్క కొత్తగా సాధించాల్సింది ఇక్కడేం లేదు. వైవిధ్యమైన చిత్రాలు..పాత్రలతో ప్రయోగాలు చేయడం తప్ప! అంతకు మించి స్వీటీ తెపై చెప్పాల్సింది ఏమీ లేదు. రొటీన్ పాత్రలతో బోర్ ఫీలైన నటి: అందుకే తనలో రెండవ కోణాన్ని తెరపైకి తేవడానికి తాను కూడా సిద్దంగా ఉన్నట్లు వెల్లడించింది. హీరోయిన్ పాత్రలు పోషించి తాను కూడా బోర్ ఫీలవుతుంది. అందుకే వాటికి భిన్నంగా ఉండే ప్రతి నాయిక పాత్రలు పోషించాలని ఉందన్న విషయాన్ని ఓపెన్ గా షేర్ చేసింది. అవును ఈ సంగతి తానే స్వయంగా రివీల్ చేసింది. వెండి తెరపై విలనీగా అలరించాలని ఉందని మనసులో మాటను బయట పెట్టింది. ఈ తరహా పాత్రలకు అనుష్క అన్నిరకాలుగా అర్హురాలే. ఎత్తుకు ఎత్తు..బరువుకు బరువు గల నటి. వాళ్లిద్దరి తర్వాత ఆమె: ప్రతి నాయిక ఆహార్యంలోనూ అదిరిపోతుంది. ఆమె ఇమేజ్ కు తగ్గ విలనీ పాత్ర పడిందంటే? అందులో అనుష్క మంచి నటిగా ఆరితేరుతుంది. అసలే టాలీవుడ్ లో విలన్ల కొరత ఉండనే ఉంది. అందులోనూ లేడీ విలన్లు అంటే ఒక్కరూ కూడా కనిపించరు. అనుష్క లాంటి నటి విలన్ అయితే చాలా మందిని రీప్లేస్ చేస్తుంది. మేల్ విలన్స్ ను చూసి చూసి తెలుగు ప్రేక్షకులు కూడా బోర్ ఫీలవుతున్నారు. రమ్య కృష్ణ తర్వాత నీలాంబరి రేంజ్ లో ఎవరూ సక్సెస్ అవ్వలేదు. ఎవరు తీసుకుంటారా ఛాన్స్: ఆ తర్వాత కొంత మంది నటీమణులు నెగిటివ్ పాత్రలు పోషించారు గానీ పెద్దగా పండలేదు. రమ్యకృష్ణ తర్వాత తమిళ నటి వరలక్ష్మి కొన్ని చిత్రాల్లో ది బెస్ట్ పెర్ఫార్ మెన్స్ తో అదర గొట్టింది.

## కూలీ ఓటీటీలోకి వచ్చేదప్పుడే!




కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా కూలీ. ఈ సినిమాలో భారీ తారాగణం నటించింది. బాలీవుడ్ నుంచి ఆమిర్ ఖాన్ ఈ సినిమాలో ఓ గెస్ట్ రోల్ చేయగా, టాలీవుడ్ నుంచి కింగ్ నాగార్జున కూలీలో విలన్ గా నటించారు. కన్నడ స్టార్ ఉపేంద్ర, మలయాళ నటుడు సౌబిన్ షాహిర్ కూలీలో కీలక పాత్రల్లో నటించారు.భారీ క్యాస్టింగ్ తో తెరకెక్కిన ఈ సినిమాపై రిలీజ్ కు ముందు భారీ అంచనాలున్నాయి. కోలీవుడ్ నుంచి మొదట రాబోయే రూ.1000 కోట్ల సినిమా ఇదేనని కూలీ సినిమాపై చాలానే ఆశలు పెట్టుకున్నారు తమిళ ఆడియన్స్. కానీ రిలీజ్ తర్వాత వారి అంచనాలన్నీ తారుమారయ్యాయి. కూలీ సినిమాకు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం దక్కలేదు.దీంతో ఈ సినిమాకు మిక్స్డ్ టాక్ వచ్చింది. అయితే టాక్ ఎలా ఉన్నా కూలీ మూవీ వరల్డ్ వైడ్ గా రూ.500 కోట్లు వసూలు చేసింది. ఆగస్ట్ 14న ప్రేక్షకుల ఇండిపెండెన్స్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చిన కూలీ సినిమా బాక్సాఫీస్ వద్ద యావరేజ్ గా నిలవగా, ఈ సినిమా ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని ఓ వర్గం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కూలీ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ గురించి అప్డేట్ వచ్చింది. సెప్టెంబర్ 11నుంచి ప్రైమ్ వీడియోలో కూలీ సినిమా రిలీజ్ కానున్నట్టు మేకర్స్ వెల్లడిస్తూ ఓ స్పెషల్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూలీ సినిమా సెప్టెంబర్ 11 నుంచి స్ట్రీమింగ్ కానుందని ప్రైమ్ వీడియో వెల్లడించింది. శృతి హాసన్, సత్యరాజ్ కీలకపాత్రలో నటించిన కూలీ సినిమాలో పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ చేయగా సన్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మించిన విషయం తెలిసిందే.

## మా ఇద్దరికీ చాలా పోలీకలున్నాయి



దుల్కర్ సల్మాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఎంతో మంది అమ్మాయిలకు రాకుమారుడు ఈయన. దుల్కర్ సల్మాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఎంతో మంది అమ్మాయిలకు రాకుమారుడు ఈయన. మలయాళ హీరో అయినప్పటికీ తెలుగులోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు దుల్కర్. ఓకే బంగారం సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన దుల్కర్ అప్పట్నుంచి తన ప్రతీ సినిమానూ తెలుగులోకి డబ్ చేస్తూ వస్తున్నారు. టాలీవుడ్ లో వరుస హిట్లతో దూసుకెళ్తున్న దుల్కర్ తెలుగులో తనకు మంచి ఆదరణ ఉందని గుర్తించిన దుల్కర్ మహానటి సినిమాలో జెమినీ గణేషన్ గా జీవించి ఎంతో మందిని మెప్పించారు. తర్వాత సీతారామం సినిమాతో రామ్ గా ఎంతో మంది మనసుల్ని గెలుచుకున్న దుల్కర్, రీసెంట్ గా లక్కీ భాస్కర్ తో మరో మంచి సక్సెస్ ను అందుకుని సక్సెస్‌ఫుల్ గా దూసుకెళ్తున్నారు. అయితే ఓ వైపు హీరోగా నటిస్తూనే దుల్కర్ తన బ్యానర్ లో సినిమాలు నిర్మిస్తారనే విషయం తెలిసిందే. సూపర్ హిట్ గా దూసుకెళ్తున్న కొత్త లోక తాజాగా దుల్కర్ తన సొంత బ్యానర్ అయిన వేఫేరర్ ఫిల్మ్స్ లో కొత్త లోక అనే సినిమాను తెరకెక్కించగా ఆ సినిమా సూపర్ హిట్ గా నిలిచి మంచి కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తుంది. కేవలం మలయాళంలోనే కాకుండా తెలుగులో కూడా ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుంది. రీసెంట్ గా ఈ సినిమా సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించగా అందులో దుల్కర్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆ హీరోయిన్ నాకు చెల్లి దుల్కర్ లాంటి అందమైన హీరో ఓ హీరోయిన్ గురించి మాట్లాడుతూ ఆమె తన చెల్లి లాంటిదన్నారు. కొత్త లోక హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ తనకు చెల్లి లాంటిదని, గత జన్మలో తామిద్దరూ ట్విన్స్ గా పుట్టి ఉంటామని అన్నారు. తనకు, కళ్యాణికి సేమ్ వర్రీస్, సేమ్ ఇన్‌సెక్యూరిటీస్ ఉంటాయని, చాలా విషయాల్లో ఇద్దరం సిమిలర్ గా ఉంటామని దుల్కర్ చెప్పగా ఇప్పుడాయన మాటలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక కొత్త లోక సినిమా విషయానికొస్తే డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్ట్ 28న రిలీజైంది. ఫస్ట్ షో నుంచే ఈ మూవీకి మంచి టాక్ రాగా, మొదటి రోజే కొత్త లోక రూ.2.7 కోట్లు కలెక్ట్ చేసింది. సుమారు రూ.30 కోట్లతో తెరకెక్కిన ఈ సినిమా ఇప్పటికే నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లకు భారీ లాభాల్ని తెచ్చిపెట్టింది